## చీర్యాల లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్న రాష్ట్ర స్పెషల్ సెక్రటరీ,జిల్లా కలెక్టర్



చీర్యాల లక్ష్మీనృసింహ్మస్వామిని దర్శించుకున్న రాష్ట్ర స్పెషల్ సెక్రటరీ విజయేంద్ర బోయి,జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్

**కీసర,మే31,ప్రభాతవార్త:** శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనృసింహ్మస్వామిని తెలంగాణ రాష్ట్ర స్పెషల్ సెక్రటరీ విజయేంద్ర బోయి,మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్,అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య దర్శించుకున్నారు.ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ వేద పండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం స్వామివారి శేష వస్త్రాలు,తీర్ధ ప్రసాదాలు అందజేసి,స్వామి వారి చిత్ర పటాన్ని అందజేశారు.వేదపండితులు స్వామివారి ఆశీర్వచనం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రవి,తహశీల్దార్ గౌరివత్సల,ఆలయ ధర్మకర్త మల్లారపు శ్రీహరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## ఐఐటి, నీట్ పరీక్షల బోధనకు దరఖాస్తులు ఆహ్వానం

**మొయినాబాద్, మే 31 ప్రభాతవార్త:**

చిల్కూరు, నార్సింగి, గౌలిదొడ్డి (బాలుర), బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఐఐటి, నీట్ పరీక్షలకు శిక్షణ ఇవ్వడానికి ఆసక్తి, అనుభవం ఉన్న అధ్యాపకుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల సాంఘిక సంక్షేమ గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి డా.శారదా వెంకటేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఐఐటి, నీట్ శిక్షణలో పదేళ్ల బోధనానుభవం ఉండాలని, ప్రశ్నపత్రాల రూపకల్పన చేయగలిగిన అనుభవం ఉండాలని అన్నారు. కనీసం రెండు సంవత్సరాల బోధన చేయడానికి ఒప్పంద పత్రం రాసిఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. చిల్కూరులో ఫిజిక్స్1, నార్సింగ్‌లో ఫిజిక్స్ 1, గౌలిదొడ్డిలో గణితం 2, ఫిజిక్స్ 2, కెమిస్ట్రీ 3, జువాలజీ 1 ఖాళీలు ఉన్నాయని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు జూన్ 3వ తేదీ ఉదయం పది గంటలకు గౌలిదొడ్డిలోని గురుకుల బాలికల పాఠశాలకు హాజరు కావాలని శారదా వెంకటేశ్ తెలిపారు.

# తుర్కపల్లిలో అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి

**శామీర్‌పేట, మే 31, ప్రభాతవార్త**

తుర్కపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులను రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి విచ్చేసి ప్రారంభించారు. తుర్కపల్లి గ్రామపంచాయతీ నిధులతో పాటు ఎంపి, ఎమ్మెల్యే, జడ్పీ,మండల వివిధ రకాల నిధులు సుమారు 6.5కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి మల్లారెడ్డి విచ్చేసి ప్రారంభించారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలోని వివిధ వార్డులలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. గ్రామంలో చేపట్టిన సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,బస్టాండ్ షెల్టర్స్, మార్కెట్ యార్డు, కమ్యూనిటీ హాల్స్‌ను మంత్రి మల్లారెడ్డి పర్యటించి ప్రారంభించారు. తుర్కపల్లి గ్రామ సర్పంచు జి.కవితవేణుగోపాల్‌రెడ్డి, ఉపసర్పంచు యూసుఫ్‌బాబ, వార్డు సభ్యుల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కరించటానికి, సౌకర్యాలు, మౌళిక సదుపాయాలు కల్పించటనికి కృషి జరుగుతుందని అన్నారు. తుర్కపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. గ్రామపంచాయతీ నిధులతో పాటు వివిధ రకాల నిధులతో పలు అభివృద్ధి పనులు పూర్తి చేసుకుని ప్రారంభించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు జూన్ 2వ తేదీ నుంచి ప్రారంభం అవుతున్నందున 21రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున ప్రజలు పాల్గొనాలని మంత్రి మల్లారెడ్డి సూచించారు. మార్కెట్ యార్డులో కూరగాయలు అమ్ముకోవటానికి రైతులకు ఇబ్బందులు కల్గకుండ ఏర్పాట్లు చేయాలని స్థలం తక్కువలో ఎక్కువ మందికి అలాట్ చేస్తే ఇరుకుగా ఉంటుందని నెంబర్లను సవరించాలని స్థలం బట్టి అమ్ముకునే వారికి అలాట్ చేయాలని పలువురు రైతు మహిళలు కోరారు. గ్రామంలో సుమారు 6.5కోట్ల రూపాయలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగ ప్రారంభించుకోవటం జరిగిందని గ్రామ సర్పంచు జి.కవితవేణుగోపాల్‌రెడ్డి, ఉపసర్పంచు యూసుప్‌బాబ తెలిపారు. గ్రామానికి కొన్ని నిధులు మంత్రి మల్లారెడ్డితో పాటు మల్కాజ్‌గిరి ఎంపి రేవంత్‌రెడ్డి కూడ అభివృద్ధి పనులకు నిధులు ఇచ్చి చేయూతనిచ్చారని సర్పంచు జి.కవితవేణుగోపాల్‌రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలా లయ్య, గ్రామ సర్పంచు జి.కవితవేణుగోపాల్‌రెడ్డి, స్థానిక ఎంపిటిసి (వైస్ ఎంపిపి) ఎల్లు సుజాత తిరుపతిరెడ్డి,ఉపసర్పంచు యూసుప్‌బాబు, జడ్పీ కోఆప్షన్ సభ్యులు జహీర్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, డిఇ వేణుగోపాల్, ఎఇ శ్రీనివాస్, ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎండి జహంగీర్, శామీర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్,మండల నాయకులు జి.హరి మోహన్‌రెడ్డి, గ్రామ నాయకులు ఆర్.యాదగిరి, ఫణిరాజు, మాజీ ఎంపిటిసి డి.ముత్యాలు, గ్రామ మాజీ సర్పంచులు కృష్ణ, మల్లేశ్, పలువురు వార్డుసభ్యులు,పలువురు అధికారులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



శామీర్‌పేట మండలం తుర్కపల్లి గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న ఎంపిపి,జడ్పీటిసి, సర్పంచు, ఎంపిటిసి, ఉపసర్పంచు, వార్డుసభ్యులు,పలువురు నాయకులు, అధికారులు

## విప్రహిత బ్రాహ్మణ సంక్షేమ సదనం ప్రారంభోత్సవం

### -ముఖ్యమంత్రితో కలిసి పాల్గొన్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

**రంగారెడ్డిజిల్లా, హైదరాబాద్, మే 31, (ప్రభాతవార్త) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గోపన్ పల్లి వద్ద విప్రహిత బ్రాహ్మణ సంక్షేమ సదనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కలిసి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. బ్రాహ్మణ సోదరులకు సీఎం కేసీఆర్ వరాల జల్లు కురిపించారు. వేద, శాస్త్ర పండితుల గౌరవ వేతన బృతి రూ.2500 నుంచి రూ.5000లకు పెంపు, అదేవిధంగా బృతి పొందే వయస్సు 75 నుంచి 65 ఏళ్లకు తగ్గింపు, మరో 2796 ఆలయాలకు దూప దీప నైవేద్య పథకం వర్తింపు. ప్రస్తుతం దూప దీప నైవేద్య పథకం కింద ఆలయాల నిర్వహణ కోసం అర్చకులకు అందించే నగదు సహాయం రూ.6వేల నుంచి 10వేలకు పెంపు. వేద పాఠశాలల నిర్వహణ కోసం అందించే రూ.2లక్షల అన్యువల్ గ్రాంట్‌గా ప్రతి ఏటా విడుదల. ఐఐటీ, ఐఐఎంలో చదివే బ్రాహ్మణ విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకం వర్తింపు. అతి త్వరలోనే అనువంశిక అర్చకుల సమస్యలను శాశ్వత పరిష్కారం. సంస్కృత కవి, వ్యాఖ్యాత కొలచల మల్లినాథ సూరి పేరును రాష్ట్రంలోనే తొలి సంస్కృత విశ్వవిద్యాలయం మెదక్‌లో ఏర్పాటు.



హోమం వద్ద సీఎంతో కలిసి పూజలు చేస్తున్న మంత్రి

## మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు రాజకీయ అవగాహన శూన్యం

### - వచ్చే ఎన్నికల్లో మంత్రికి, ఎమ్మెల్యేకు ఓటమి తప్పదు : బిజెపి నాయకులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

**షాద్‌నగర్, మే 31, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వచ్చే ఎన్నికల్లో ఓడిపోతారనే భయంతో కనీస అవగాహన లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, బీజేపీ పార్టీ అంటే అధికార బీఆర్ఎస్ నాయకులకు భయం పట్టుకుందని బీజేపీ నాయకులు ఏద్దేవా చేశారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మంగళవారం షాద్‌నగర్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేసిన ప్రసంగంపై షాద్‌నగర్ బీజేపీ నాయకులు తీవ్ర స్థాయిలో విరుకుపడ్డారు. ఈ మేరకు బుధవారం బీజేపీ నాయకులు షాద్‌నగర్ పట్టణంలోని దేవీగ్రాండ్ సమావేశ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మంత్రి ప్రసంగాన్ని ఎండగట్టారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ సభలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ రాజకీయ అవగాహన రహిత్యం స్పష్టంగా కనిపిస్తుందని వారు అన్నారు. తెలంగాణలో బీజేపీ చొరబడిందని మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శనమని, బీజేపీ పార్టీ ఎప్పుడు పుట్టిందో ముందు తెలుసుకోవాలన్నారు. నిన్న మొన్న వచ్చిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు బీజేపీని ప్రశ్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఇలాఖాలో ఏం జరుగుతుందో...? తమకు తెలియదా అని వారు ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ లో రౌడీయిజం, దౌర్జన్యం అక్రమాలతో రాజ్యాన్ని ఏలుతున్న మంత్రి బీజేపీనని విమర్శించే స్థాయి కాదని అన్నారు. నియోజకవర్గంలో ఎంత అభివృద్ధి జరిగిందో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు కళ్ళకు కట్టినట్లు చూపెడతామని దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. నియోజకవర్గంలో పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వడానికి చేతులు రావు కానీ ఎమ్మెల్యేకు అందమైన క్యాంపు భవంతిని నిర్మించి ఇవ్వడానికి ప్రభుత్వం వద్ద డబ్బులు ఉన్నాయా...? అంటూ వారు ప్రశ్నించారు. ఎంత మంది ఉద్యమకాఉలను ఆదుకున్నారో ఎంత మంది జర్నలిస్టులను ఆదుకున్నారో ఎంత మంది అమరవీరుల కుటుంబాలను ఆదుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో అనేక సమస్యలతో ప్రజలు బాధపడుతుంటే సొంత ఆర్బాటాల కోసం లక్షల రూపాయలు తగలేస్తున్న పాలకులను ఏమనాలని ప్రశ్నించారు. ఎవరి చరిత్ర ఏమిటో చూపిస్తామని మంత్రి ప్రతిపక్షాలవి ఏం పీకుతారో తాము కూడా చూస్తామని ప్రతి సవాల్ విసిరారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ టి.విజయ్‌కుమార్, సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య, భూపాలచారి, దేపల్లి ఆశోక్‌గౌడ్, నాయకులు మురళీ, రిషికేష్, శ్రీనివాస్, వంశీ, మనోహార్‌రెడ్డి, మోహాన్‌సింగ్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర అవతరణ వేడుకలకు ఏర్పాట్లు చేపట్టాలి

### -జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్2న నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.రాష్ట్ర శతాబ్ది ఉత్సవాలు,అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణపై బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా ఎస్పీ కోటిరెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్‌లతో కలసి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు ఉదయం 9 గంటలకు ముఖ్యఅతిథి బి .వినోద్ కుమార్,వైస్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం గారిచే పతాకావిష్కరణ గావించడం జరుగుతుందని తెలిపారు.అన్ని గ్రామ పంచాయతీలు,మండల కేంద్రాలు మున్సిపాలిటీలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పథకావిష్కరణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు.పతాకావిష్కరణ కార్యక్రమంలో ప్రతి ఒక్క ఉద్యోగి పాల్గొనాలని సూచించారు.ప్రతి కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల లోగోలను పెట్టుకోవాలని ఆదేశించారు.జూన్ 3న రైతు దినోత్సవాన్ని జిల్లాలోని 99రైతు వేదికల వద్ద ఘనంగా నిర్వహించాలని ,ప్రతి రైతు వేదిక వద్ద 1000మంది రైతులు పాల్గొనేలా ఎడ్ల బండ్లు,ట్రాక్టర్లు,ఇతర వాహనాల ద్వారా జాగ్రత్తగా తరలించాలన్నారు.వాహనాలు ఎడ్ల బండ్లను అందంగా అలంకరించి డప్పులు, వాయిద్యాలతో ఊరేగింపుగా 10 : 30 గంటలకు రైతు వేదికలకు చేరుకోవాలని అన్నారు.రైతు వేదికలలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులకు పంటలపై సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలని,అలాగే రైతులకు ప్రభుత్వం అందించిన రైతుబంధు, రైతబీమా,ఉచిత విద్యుత్తు,తదితర అంశాలపై లబ్ధిపొందిన రైతులతో మాట్లాడించాలని సూచించారు.కార్యక్రమానినన విజయవంతం చేసేందుకు కమిటీలను ఏర్పాటు చేసుకొని వెయ్యి మంది రైతులకు మంచి భోజనం పెట్టాలన్నారు.అణువైన స్థలంలో భోజనం ఏర్పాట్లు చేయాలని అవసరమైన షామియానాలు,కుర్చీలు,తాగునీరు సదుపాయాలు సమకూర్చాలని సూచించారు.ఈ కార్యక్రమాలలో అన్ని శాఖలు 2వ తేది నుండి 22వరకు అన్ని కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.జూన్ 4న సురక్ష దినోత్సవం,5న విద్యుత్ విజయోత్సవం,8న ఊరురా చెరువుల పండుగ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు.విద్యుత్ విజయోత్సవం సందర్భంగా జూన్5న నియోజకవర్గ స్థాయిలో రైతులు, వినియోగదారులు ,ప్రజా ప్రతనిధులతో వెయ్యి మందితో కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.జిల్లాలోని అనినన సబ్ స్టేషన్లను 21 రోజుల పాటు విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించాలని సూచించారు.ఇట్టి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.జూన్ 8న ఊరూరా చెరువల పండుగ సందర్భంగా నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో చెరువుల వద్ద సాయంత్రం 5గంటలకు చెరువుల పండుగ నిర్వహించాలన్నారు. డప్పులు, బోనాలు బతుకమ్మలతో ఊరేగింపుగా చెరువుల వద్దకు చేరుకునేలా చర్యలు చేపట్టాలన్నారు.కార్యక్రమం అనంతరం రాత్రి భోజనాలకు విద్యుత్ ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు.రైతు దినోత్సవం ఊరూరా చెరువుల పండగ ఈ రెండు కార్యక్రమాలు చాలా ముఖ్యమైనవి అధికారులందరూ పూర్తి శ్రద్ధతో పనులను విజయవంతం చేయాలన్నారు.



అనంతరం జిల్లా ఎస్పీ కోటి రెడ్డి మాట్లాడుతూ...21 రోజుల పాటు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని పోలీసు శాఖ అధికారులు విధులు నిర్వహించాలన్నారు.జూన్ 4న సురక్ష దినోత్సవంతో పాటు 12న తెలంగాణ రన్ రెండు కార్యక్రమాలను పోలీస్ శాఖ విజయవంతంగా నిర్వహించాలన్నారు.జూన్ 3న రైతు దినోత్సవం సందర్భంగా బోజనాల వద్ద తొక్కిసలాట జరగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు.జూన్ 4న సురక్ష దినోత్సవ సందర్భంగా జిల్లాలో పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు.

జిల్లా స్థాయిలో సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక బిజెఆర్ చౌరస్తా నుండి ఎమ్మార్పి పెట్రోల్ పంప్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఇట్టి ర్యాలీలో అధికారులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.రైతు దినోత్సవం చెరువుల పండగ పెద్ద కార్యక్రమాలు అయినందున ఎలాంటి పొరపాట్లు జరగకుండా కార్యక్రమాలను విజయవంతం చేయాలా పోలీస్ శాఖ విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు,తహసీల్దారులు, ఎంపిడివోలు,ఎంపివోలు ,మున్సిపల్ కమిషనర్లు,ఏపివోలు,మిషన్ భగీరథ,ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు ,పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాలను భావితరాలు గుర్తుంచుకునేలా నిర్వహించాలి

### -మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్
### -ఉత్సవాలకు జిల్లా ప్రత్యేక అధికారిణిగా బోయి విజేయేందిర నియామకం
### -శామీర్‌పేట, కీసర మండలాల్లో పర్యటించిన వైనం

**శామీర్‌పేట (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) మే 31, ప్రభాతవార్త**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను జిల్లాలో భావితరాలు గుర్తుంచుకునేలా ఘనంగ నిర్వహించాలని, అధికారులు అందరు సమన్వయంతో వ్యవరించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించారు. అయితే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల వేడుకలకు జిల్లా ప్రత్యేక అధికారిణిగా బోయి విజయేందిర నియమితులయ్యారు. బుధవారం మేడ్చల్ జిల్లాలోని శామీర్‌పేట, కీసర మండలాలను వారు సందర్శించారు. శామీర్‌పేట పెద్ద చెరువుకట్ట మైసమ్మ ఆలయాన్ని జిల్లా ప్రత్యేక అధికారిణి బోయి విజయేందిరతో కలిసి జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య జిల్లా అధికారులు సందర్శించి దర్శించుకున్నారు. ఆ తరువాత శామీర్‌పేట పెద్ద చెరువును వారు పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగ శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద సాగునీటి దినోత్సవాన్ని-చెరువుల పండుగ నిర్వహించటానికి పరిశీలించారు. ఆ తరువాత కీసర మండలంలోని చీర్యాల శ్రీలక్ష్మినర్సింహ్మస్వామిని జిల్లా ప్రత్యేక అధికారిణి బోయి విజయేందిర, జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌లకు ఆ ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆ తరువాత కీసరలోని రైతువేధికను పరిశీలించి చేపట్టాల్సిన మరిన్ని పనులకు సంబంధించి సలహాలు, సూచనలు సంబంధిత అధికారులకు చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో రైతు దినోత్సవాన్ని, సాగునీటి దినోత్సవాన్ని, ఊరూరా చెరువుల పండుగతో పాటు ఇప్పటి వరకు ఏఏ పనులు చేశారన్న వివరాలను అడిగి తెలుసుకుని మరిన్ని సూచనలు వారు చేశారు. ఈ సందర్భంగ కలెక్టర్ అమోయ్‌కుమార్ ఉత్సవాల జిల్లా ప్రత్యేక అధికారిణి బోయి విజయేందిరకు వివరిస్తూ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగ పకడ్బంధీగ నిర్వహించటానికి అధికారులతో పలుసార్లు ముందస్తు ఏర్పాట్లు, సమీక్ష సమావేశాలు నిర్వహించామని అన్నారు. వారికి పూర్తి స్థాయిలో దిశా నిర్దేశం చేశామన్నారు. ఆదివారం కూడ జిల్లా అధికారులతో, ప్రజాప్రతినిధులతో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో కార్యాచరణను ఆమోధించుకోవటంతో పాటు గ్రామ,నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసి కార్యక్రమాలపై అవగాహణ తీసుకవచ్చి సిబ్బందికి విధులు కేటాయిస్తూ ఆదేశాలు ఇవ్వటం జరిగిందని ఆమెకు కలెక్టర్ వివరించారు. జిల్లాలోని ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో సమావేశాలు కూడ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రధానంగ క్లస్టర్ పరిధిలో గ్రామాల్లో చేపట్టబోయే పెద్ద కార్యక్రమాలు రైతుదినోత్సవం, ఊరూరా చెరువు పండుగలను ఘనంగ నిర్వహించటానికి ఏర్పాట్లు చేశామన్నారు. నోడల్ అధికారులు తమ శాఖ ఇచ్చే ఆదేశాలతో పాటు కార్యక్రమాల షెడ్యూల్ ప్రకారం 2014కు ముందు ప్రస్తుతం ఇప్పటి వరకు సాధించిన ప్రగతిపై నియోజకవర్గం వారీగ గ్రామ, మండలాల వారీగ నాటి-నేటి పరిస్థితితులను అద్దం పట్టె విధంగ అవసరమైన చోట్ల ప్లెక్సీలు ఏర్పాటు చేయటానికి ఆదేశాలు ఇచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. 3న శనివారం రైతుదినోత్సవాలను నిర్వహించటానికి జిల్లాలోని రైతువేధికలు కేంద్రంగ వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించాలని, సాధించిన ప్రగతి, విజయాలను, ఉచితకరంటు, రైతుబంధు, రైతుభీమా, విశిష్టతను తెలుపటానికి ప్లెక్సీలు ఏర్పాటు చేయాలని అధికారులకు తెలుపటం జరిగిందన్నారు. ప్రతి గ్రామం నుంచి రైతులు రైతు వేధికలకు డప్పులతో పండుగ వాతావరణంలో జరుపుకోవాలని,భోజన ఏర్పాట్లు కూడ ఉండాలని అన్నారు. 7న సాగునీటి దినోత్సవం సాగునీటి రంగంలో సాధించిన రికార్డు స్థాయి ప్రగతిని వివరిస్తూ నియోజకవర్గంలో సభలు ఏర్పాటు చేయాలని, ప్లెక్సీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. 8న ఊరూరా చెరువుల పండుగ నిర్వహించాలని, డప్పులు, బోనాలు, బతుకమ్మలతో కూడిన సాంస్కృతిక ప్రదర్శనలు, గోరేటి వెంకన్న రచించిన చెరువు పాటలు ఇతర కవులు రచించిన పాటలను పాడుతూ మత్సకారుల వలల ఊరేగింపులతో పాటు చెరువుకట్టలపై సభలు ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సహపంక్తిబోజనంలు ఏర్పాటుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు తెలుపటం జరిగిందని కలెక్టర్ ఆమెకు వివరించారు. ఈ పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, డిఆర్‌డిఓ పద్మజారాణి, ఆర్డీఓ రవి, ఇరిగేషన్ డిఇ సురేశ్, జిల్లా వ్యవసాయ అధికారి రేఖామేరి, ఉద్యానవన అధికారి నీరజ గాంధి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



శామీర్‌పేట పెద్ద చెరువు కట్టమైసమ్మ అమ్మవారిని జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, ఉత్సవాల జిల్లా ప్రత్యేక అధికారిణి బోయి విజయేందిర, అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, జిల్లా అధికారులు దర్శించుకుని పర్యటించిన దృశ్యం




కీసరలోని రైతువేధికను సందర్శించిన జిల్లా కలెక్టర్, ఉత్సవాల ప్రత్యేక అధికారిణి, పలువురు అధికారులు

## అర్చకుల వేతనాల పెంపు పట్ల డీడీఎన్ఎస్ హర్షం

### -ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు
### -డీడీఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవశర్మ



బ్రహ్మణ సంక్షేమ సదన్ భవన ప్రారంభంలో రాష్ట్ర అధ్యక్షులు

**కొడంగల్,మే 31ప్రభాతవార్త**

దూప దీప నైవేద్య అర్చకుల(డీడీఎన్ఎస్)కు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు వేతనాలు పెంచుతున్నట్లు ప్రకటించడంపై అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.బుధవారం హైద్రాబాద్‌లోని శేరిలింగంపల్లి మండలం గోపన్‌పల్లి గ్రామంలో బ్రహ్మణ సంక్షేమ సదన్ ప్రారంబించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ డీడీఎన్ఎస్ అర్చకులకు రూ.6వేల నుంచి రూ.10వేలకు వేతనాలు పెంచుతున్నట్లు ప్రకటించడం హర్షణీయమని పేర్కొన్నారు.అర్చకుల జీవన స్ధితిగతులపై గతంలో పలుమార్లు గౌరవ వేతనం రూ.22,500లకు అందించాలని ప్రభుత్వం దృష్టికి తీసువెళ్ళామని అన్నారు.సీఎం కేసీఆర్ అర్చకులకు రూ.10వేల వేతనాలు అందించనున్నట్లు ప్రకటించడంతో ఆశించిన స్ధాయిలో పెంచకపోవడంతో కొంతమేర అవేదన ఉందని తెలిపారు.డీడీఎన్ఎస్ అర్చకులు జాకరూకతతో మెలుగుతూ రాబోయే రోజుల్లో రూ.22,500లు పొందే విధంగా జిల్లా,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృతనిశ్చయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తెలంగాణా ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వేతన పెంపుకు కృషి చేసిన పెద్దలు శ్రీమాన్ రమణాచార్యులకు ధన వ్యవాదాలు తెలిపారు.జూన్ 2వ తేదిన తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవంను పురస్కరించుకొని రాష్ట్రంలోని దేవాలయాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ గోత్ర నామాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో డీడీఎన్ఎస్ జిల్లా అధ్యక్షులు లోకూర్తి జయతీర్ధాచారి,సభ్యులు కిట్టుస్వామి తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే సాయన్న నిధుల ద్వారా మంజూరైన

## పనుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు : లాస్య నందిత



రెజిమెంటల్ బజార్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న మాజీ కార్పొరేటర్ లాస్య నందిత తదితరులు

కంటోన్మెంట్, మే 31 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం దివంగత ఎమ్మెల్యే సాయన్న నిధుల ద్వారా మోండా డివిజన్‌లో కోటి 80 లక్షల నిధులు మంజూరైయ్యాయని, వాటి పనులకు శ్రీకారం చుట్టేందుకు ఏర్పాట్లు సిద్ధమైయ్యాయని దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు మాజీ కార్పొరేటర్ లాస్య నందిత తెలిపారు. బుధవారం మోండా డివిజన్ లోని రెజిమెంటల్ బజార్‌లోని రెజిమెంటల్ బజార్ వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో ఏరులై పారుతున్న డ్రైనేజీ, అధ్వాన్నంగా ఉన్న రోడ్ల మరమ్మత్తులకు శాశ్వత మరమ్మత్తు చేపట్టేందుకు నిధులు మంజూరైయ్యాయని, అభివృద్ధి పనులు వేగవంతంగా చర్యలు చేపట్టాలని జలమండలి ఎండి దాన కిషోర్‌లతో చర్చించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రవిందర్, మాజీ కో-అప్షన్ సభ్యుడు నర్సింహ్మా ముదిరాజ్, బిఆర్ఎస్ నేతలు పనస సంతోష్, అశోక్, సదానంద్ గౌడ్, దాసరి కర్ణకుమార్, అశోక్, రాంమోహన్, సృజన్ ముదిరాజ్, కాశిరెడ్డి, పంగ రాజయ్య, ఎస్.రాము తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగుట్ట ప్రభుత్వ పాఠశాలకు క్లీనింగ్ పరికరాన్ని అందజేసిన బిజెపి నేతలు



అడ్డగుట్ట ప్రభుత్వ పాఠశాలకు క్లీనింగ్ పరికరాన్ని అందజేస్తున్న బిజెపి నేతలు ఉదయ్ యాదవ్,కన్నాభిరామ్, మంద సురేశ్,హంసరాజ్

అడ్డగుట్ట, మే 31 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉపయోగించే మూత్రశాలలు మరింత పరిశుభ్రంగా ఉండేందుకు కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ జి.కిషన్ రెడ్డి నిధుల ద్వారా అడ్డగుట్ట ప్రభుత్వ పాఠశాలకు విడుదలైన హై ప్రెసర్ క్లీనింగ్ పరికరాన్ని బుధవారం అడ్డగుట్ట ప్రభుత్వ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్‌కు అడ్డగుట్ట బిజెపి నేతలు అందజేశారు. మూత్రశాలల ద్వారా తోటి విద్యార్థులకు అంటువ్యాధులు ప్రభల కుండా ఎంపీ నిధుల ద్వారా మం జూరైన హై ప్రెసర్ క్లీనింగ్ పరికరాన్ని పాఠశాల యాజమా న్యం సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని బిజెపి నాయ కులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షుడు అంబాల మహేశ్, బిజెవైఎం అధ్యక్షుడు గెల్లు ఉదయ్ యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సి.హెచ్. కన్నాభిరామ్, బిజెపి నాయకులు జి.హంసరాజ్, కళావతి, వీరేశం, నర్సింహ్మా, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్టలో మాజీ ఎమ్మెల్యే పాదయాత్ర



పాదయాత్రలో అభివాదం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

జీడిమెట్ల, మే31 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని దేవమ్మ బస్తీ, సంజయ్‌పురి కాలనీ,బస్టాప్, అంజయ్య నగర్ బస్తీలలో బుధవారం మాజీ ఎమ్మెల్యే, బీజేపి రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ పాదయాత్ర నిర్వహించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ గత మూడేళ్ళుగా ప్రతి పేదవాడికి 5కిలోల బియ్యం కేంద్రమే ఉచితంగా అందిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం బియ్యం పంపిణీని నిలిపివేసిందన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కేసీఆర్, ప్రశ్నా పత్రాలను లీక్ చేసి యువత భవిష్యత్తుతో ఆటలాడుతున్నాడని తీవ్రంగా మండిపడ్డారు. నియోజకవర్గం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ జగద్గిరిగుట్టలో నూతన బస్సు డిపో, కళాశాల, బస్తీ దవాఖాన ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ చేస్తున్న మోసాలను గమనించి రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని, బీజేపి పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్‌గౌడ్, బీజేపి ఓబీసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యు డు జేకే శేఖర్‌యాదవ్, బీజేపి నాయకులు పున్నారెడ్డి, గరిగె శేఖర్ ముదిరాజ్, సురేష్‌రెడ్డి, సుధా, సిద్ధిరాంరెడ్డి, అరుణారెడ్డి, వసుంధర,రాజుయాదవ్, శ్రవణ్, గీత, అరుణ్, స్థానికులు పాల్గొన్నారు.

## తెంగాణ అవతరణ దశాబ్ధి ఉత్సవాల ఏర్పాట్లపై కౌన్సిల్ సమావేశం



కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్

కొంపల్లి, మే31 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ అవతరణ దశాబ్ధి ఉత్సవాలను నిర్వహిం చేందుకు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ కౌన్సిల్ సమావేశంలో 21రోజుల పాటు నిర్వహించే తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో అమర వీరుల స్థూపాల అలంకరణ, లైటింగ్స్, హోర్డింగ్స్, కరపత్రాలు, రంగోలి కార్యక్రమాలపై చర్చించారు. అదే విధంగా నాడు-నేడు తెలంగాణలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసే విధంగా హోర్డింగ్స, ఫ్లెక్సీల ఏర్పాటు తదితర అంశాలపై సన్న శ్రీశైలంయాదవ్ చర్చించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కమిషనర్ శ్రీహరి, మేనేజ్ శ్రీనివాస్‌గౌడ్, జూనియర్ అసిస్టెంట్ రంజిత్‌కుమార్, వార్డు కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పి.వి.నరసింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయంలో పాలిటెక్నికల్ కోర్సుల ప్రవేశాలు

మైలార్‌దేవ్‌పల్లి, మే 31 ప్రభాతవార్త : పి.వి.నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయంలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను రెండు సంవత్సరాల పాలిటెక్నికల్ కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేయటం జరిగింది.ఈ కోర్సులో ప్రవేశం కొరకు పదివ తరగతి ఉత్తీర్ణులై మరియు టిఎస్ పాలిటెక్నికల్ 2023 ప్రవేశ పరీక్షలో (అగ్రికల్చర్ స్ట్రీమ్) ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులు.పి.వి.నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలో నాలుగు పశు సంవర్ధక పాలిటెక్నికల్ కళాశాలలు ఉన్నాయి.మహబూబ్,మామునూర్ (హనుమకొండ జిల్లా ),సిద్దిపేట్ మరియు కరీంనగర్ జిల్లాలలో మొత్తం 121 సీట్లు ఉన్నాయి.ఈ కళాశాలలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా బావదేవరపల్లిలోని మత్స్య శాస్త్ర పాలిటెక్నికల్‌లో 11 సీట్లు కలవు.ఈ కోర్సులలో చేరటానికి ఆసక్తి గల విద్యార్థులు జూన్ నెల 19వ తేదీ లోపు విశ్వవిదా ్యలయం యొక్క వెబ్‌సైట్ ద్వారా అప్లికేషన్‌ను పంపించవచ్చునని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఎం.జ్ఞాన ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## తెలుగు విశ్వవిద్యాలయ కోర్సుల ప్రవేశ ప్రకటన

నాంపల్లి, మే 31 ప్రభాతవార్త : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతీయేటా నిర్వహించే వివిధ కోర్సులకు సంబంధించిన ప్రవేశ ప్రకటనను బుధవారం విడుదల చేశారు. 2023-24 విద్యా సంవత్సరానికిగాను విశ్వవిద్యాలయం నిర్వహించే రెగ్యులర్ కోర్సులలో ప్రవేశం కల్పించడానికి అర్హత కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులను కోరుతున్నారు. శిల్పం, చిత్రలేఖనం, డిజైన్స్, లైబ్రరీసైన్స్, సంగీతం, రంగస్థలం, నృత్యం, జానపదం, తెలుగు, చరిత్ర, పర్యాటకం, భాషాశాస్త్రం, జర్నలిజం, జ్యోతిషం, యోగా తదితర అంశాలలో పొట్టి తెలుగు శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పి.జి; యు.జి; పి.జి డిప్లమా; డిప్లమా; సర్టిఫికెట్ కోర్సులను నిర్వహిస్తుంది. ఆయా కోర్సులలో ప్రవేశం పొందగోరే ఆసక్తిగల అభ్యర్థుల నుండి విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తులను కోరుతున్నారు. దరఖాస్తులను జూన్ 16లోగా, ఆలస్య రుసుముతో జూన్ 30వ తేదీలోగా విశ్వవిద్యాలయానికి సమర్పించ వలసిందిగా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ తెలిపారు. **2022-24 పిహెచ్‌డి ప్రవేశాలు..** భాషాశాస్త్రం, సంగీతం, నృత్యం, రంగస్థలం, జానపదం, జర్నలిజం, చరిత్ర, సంస్కృతి, పురావస్తు శాస్త్రం, జానపద గిరిజన విజ్ఞానం అంశాలలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2023-24 విద్యా సంవత్సరానికి పిహెచ్‌డి ప్రోగ్రాంలలో ప్రవేశం కోసం ఆన్‌లైన్ ద్వారా అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరుతున్నారు. పూర్తి వివరాల కోసం విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తెలుగుయూనివర్సిటీ.ఎసి.ఇన్ లేదా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.పిఎస్‌టియుసెట్.ఆర్గ్ (ఓఆర్‌జి)లను సంప్రదించవచ్చునని రిజిస్ట్రార్ తెలిపారు.

## పొగాకు దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 5కె రన్



5కె రన్‌లో పరుగులు తీస్తున్న ఔత్సాహికులు

నిజాంపేట్, మే31 ప్రభాతవార్త: పొగాకు దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బుధవారం ఎస్ఎల్‌జీ ఆసుపత్రి యాజమాన్యం 5కె రన్‌ను నిర్వహించారు.ఈ 5కె రన్‌లో 5 సంవత్సరాల నుంచి 80ఏళ్ళ మధ్య ఉన్న వయస్సుల వారు సుమారు 800మంది పైగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డీవీఎస్ సోమరాజు మాట్లాడుతూ ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పొగాకు వాడటం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 5కె రన్‌ను నిర్వహించామన్నారు. మన దేశంలో పొగాకును సిగరెట్లు, చుట్టలు, గుట్కా, తంబా తదితర రూపాల్లో ప్రజలు ఉపయోగిస్తున్నారని, వీటిని తినడం వల్ల గెండె సమస్యలు, నాడీ, మూత్ర పిండాలు, ఊపిరితిత్తుల సమస్యలు వా ్యధులు వస్తాయని, వాటికి ఎంత దూరంగా ఉంటేమనం అంత ఆరోగ్యంగా ఉంటామన్నారు.

## ఉచిత కర్ర కత్తి సాము శిక్షణా శిబిరం



కర్ర, కత్తి సాము ఉచిత శిక్షణా శిబిరంలో శిక్షణ పొందుతున్న ఔత్సాహికులు

నాంపల్లి, మే 31 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, స్వర్ణ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాదాపూర్‌లో 45 రోజులపాటు ఉచిత కర్ర, కత్తి సాము శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు ఆశిక్, స్వర్ణయాదవ్‌లు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్రసాము అనేది పిల్లలకు ఆటవిడుపుగా నేర్చుకున్నప్పటికీ వారికి తెలియకుండానే ఇదొక ఆత్మరక్షణ కళ, ఇంద్రియాలను నియంత్రించుకునేటటువంటి అద్భుత మైన కళ అని స్పష్టం చేశారు. కర్రసాము శారీరకంగానే కాకుండా మానసికంగా చురుకుగా ఉండేందుకు, ఏకాగ్రత పెంచేందుకు సహాయపడుతూ పిల్లల్ని చైతన్యవంతుల్ని చేస్తుందన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే మన శరీరంలో అన్నిభాగాలకు ఒకేసారి వ్యాయామం దీని ప్రత్యేకత అని వివరించారు. ఉచిత శిక్షణ పొందదలచిన ఔత్సాహికు లు పూర్తి వివరాల కోసం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మాదాపూర్‌లో, 9705917455లో సంప్రదించవ చ్చునని, ఈ సదవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని సూచించారు.

## అర్హులందరికీ కల్యాణలక్ష్మీ పథకం వర్తింపు: ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్




కల్యాణలక్ష్మీ చెక్కులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,చిత్రంలో కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్‌యాదవ్ తదితరులు

హైదరాబాద్, మే 31 ప్రభాతవార్త : అర్హులైన ప్రతి ఒక్కరికీ కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాన్ని వర్తింపచేస్తామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. బుధవారం హిమాయత్‌నగర్ తహశీల్దార్ కార్యాలయంలో కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమారమేష్ యాదవ్‌తో కలిసి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణి చేశారు. 33 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1,00,116లు చొప్పున రూ.33,03,828లు విలువగల చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ఆశీస్సులతో రాష్ట్ర ప్రభుత్వం అందించే కళ్యాణలక్ష్మీ పథకం పేదింటి ఆడబిడ్డలకు వరం లాంటిదని అన్నారు. ఇది పెళ్లి సమయంలో వదువు కుటుంబానికి పెళ్లి ఖర్చుల కోసం స్వంత కుటుంబ సభ్యుడిగా సిఎం కెసిఆర్ అందిస్తున్న కానుక అని తెలిపారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు కన్నె రమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**సంజీవయ్యనగర్ సమస్యలు తీరుస్తా..** నల్లకుంట డివిజన్ పరిధిలోని సంజీవయ్యనగర్ బస్తీ సమస్యలు తీరుస్తానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. బుధవారం సంజీవయ్యనగర్ బస్తీలలో పర్యటించి స్థానికులకు ఆయన పై హామీ ఇచ్చారు.స్థానికంగా త్రాగు నీరు తగినంతగా సరఫరా లేకపోవడం, లోప్రెషర్ సరఫరా, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ వైర్లు పాడవడం వంటి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి వచ్చాయి. వెంటనే ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే సంజీవయ్యనగర్‌లో సిసి రోడ్డు కూడా వేయిస్తామని హామీ ఇచ్చారు.

### క్యూ నెట్ చెందిన ముగ్గురు వ్యక్తులను

## పోలీసులు అరెస్టు చేయడం పట్ల హర్షం

**బాధితులకు వీలైనంత త్వరగా డబ్బులు ఇప్పించాలి: డాక్టర్ దిడ్డి సుధాకర్ విజ్ఞప్తి**

సైఫాబాద్, మే 31 ప్రభాతవార్త: మోసపూరిత మార్కెటింగ్ పద్దతుల కేసులో క్యూ నెట్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులను సెంట్రల్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేయడంపై ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కోర్ కమిటి సభ్యుడు, క్యూ నెట్ బాధితుల జెఎసి కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు. క్యూ నెట్ పేరుతోనే కాకుండా విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో మళ్ళీ నిరుద్యోగులను దోచుకుంటున్న వారిని సిసిఎస్ పోలీసులు గుర్తించి పట్టుకుని విహాన్‌కు చెందిన 35 బ్యాంకు ఖాతాలలో 54 కోట్లు స్తంభింపజేయడం అభినందనీయమన్నారు. క్యూ నెట్ నిందితులు సికింద్రాబాద్‌లోని స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో వీ-ఎంపైర్ పేరుతో 50000 నుంచి 1.5 లక్షల వరకు పెట్టుబడులు పెట్టిన వారికి నెలకు 20 వేల నుంచి 60 వేలు వరకు ఇస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగ యువతను, అమాయక ప్రజలను ప్రలోభపెట్టి కోట్ల రూపాయల డబ్బులు వసూలు చేసి మోసం చేశారని ఆయన ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ భారీ మోసంపై గతవారం క్యూ నెట్ బాధితుల జెఎసి సిసిఎస్‌లో ఫిర్యాదు చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరడం జరిగిందన్నారు. వీలైనంత త్వరగా బాధితులకు డబ్బులు ఇప్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### తెలుగు దేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటి

## అధికార ప్రతినిధిగా డాక్టర్ ఎ.ఎస్ రావు నియామకం

బేగంబజార్,మే 31ప్రభాతవార్త: తెలుగు దేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటి అధికార ప్రతినిధిగా డాక్టర్ ఎ.ఎస్ రావు నియమితులయ్యారు.ఈ మేరకు తెలంగాణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించిన తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు దన్యావాదాలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సహకారంతో ముందుకువెళ్తనన్నారు.

### కనీస వేతనాల సలహా బోర్డులో అన్ని

## సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలి

సైఫాబాద్, మే 31 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జివో నెంబరు 14 ను విడుదల చేసి బిఆర్ఎస్ పార్టీకి అనుబంధంగా ఉన్న టిఆర్ఎస్‌కెవికి సంబంధించిన వారిని అత్యధికంగా కార్మిక శాఖ కనీస వేతనాల సలహా బోర్డులోకి ప్రకటించడాన్ని ఎఐటియుసి తీవ్రంగా నిరసన వ్యక్తం చేసింది. ఈ మేరకు బుధవారం ఎఐటియుసి జాతీయ నాయకురాలు డా.బి.వి.విజయలక్ష్మి, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి యూసఫ్, ఎస్.బాల్‌రాజ్ కార్మిక శాఖ స్పెషల్ చీఫ్‌సెక్రటరీ రాణికుముదినికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 103 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఎఐటియుసి నుంచి సలహా బోర్డులో సభ్యులుగా నియమించకపోవడాన్ని తప్పుపట్టారు. అన్ని కార్మిక సంఘాల సభ్యులను సలహా బోర్డులో నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఇందుకోసం తక్షణమే జివోను సవరించాలని లేని పక్షంలో ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

## బంధు సొసైటీ, మాదిగ మేధావుల ఫోరం సమావేశం

చిక్కడపల్లి, మే 31 ప్రభాతవార్త: బంధు సొసైటీ(హైదరాబాద్), మాదిగ మేధావుల ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో బంధ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి పల్లెల వీరాస్వామి సతీమణి స్వర్గీయ పల్లెల సుశీల సంతాప సభ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో విశ్రాంత ఐఆర్‌టిఎస్ అధికారి భరత్‌భూషణ్, ఎన్‌టిపిసి విశ్రాంత డీజీఎం డాక్టర్ ఆరేపల్లి రాజేందర్, విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి యు.విజయకుమార్, ఎస్.రాజలింగం, ప్రొఫెసర్ ఏకు తిరుపతి, ప్రొఫెసర్ మేడి రమణ, ప్రొఫెసర్ పురుషోత్తం, సిపిఎం నేత బిక్షమయ్య, జాన్ దర్శన్, ఎన్ఆర్ఐ ఎం.శ్రీనివాస్, మాదిగ మేధావుల ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు, బొజ్జ భిక్షమయ్య, ప్రముఖ రచయిత డాక్టర్ పసునూరి రవీందర్, జైబీం సంఘం(ఉప్పల్) నేత నల్లబాబు, సామాజికవేత్త దయానంద్, పల్లెల వీరస్వామి కుటుంబ సభ్యులు డాక్టర్ వసంత, కె.రమేశ్‌బాబు, నంద్ర రాము, ఎంసి.హృదయనాథ్‌తో పాటు వివిధ సంఘాల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. బహుజన ఉద్యమాలకు చేదోడువాదోడుగా ఉంటూ ముందుకు నడిచిన గొప్ప మహిళ పల్లెల సుశీల అని కీర్తించారు.

## పార్టీ అభివృద్ధికి కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

పేట్‌బషీరాబాద్,మే31 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని సరోజినీ గార్డెన్స్‌లో బీఆర్ఎస్ నాయకుడు కుంట సిద్ధిరాములు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, దేశంలో ఏ రా ష్ట్రం లేని విధంగా తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని,పార్టీ అభివృద్ధికై కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో విపక్షాలు సరైన బుద్ధి చెప్పే విధంగా కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిషన్‌రావు, సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూధన్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంకు ధన్యవాదాలు తెలిపిన గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం



సభ వద్ద గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు

జీడిమెట్ల, మే31 ప్రభాతవార్త: గోపాన్‌పల్లిలో ముఖ్య మంత్రి కేసీఆర్ చేతుల మీదుగా విప్రహిత బ్రాహ్మణ సేవా సదన్ ప్రారంభోత్సవాత్సవ కార్యక్రమానికి బుధవారం గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ ధూప,దీప,నైవేద్యాలకు రూ.6వేల నుంచి 10వేలకు పెంచిన ముఖ్య మంత్రి కేసీర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## విద్యా దానం గొప్పది



దరఖాస్తు పత్రాలను అందచేస్తున్న జి.జి.వై.ఎఫ్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్

బేగంబజార్,మే 31 ప్రభాతవార్త: అన్ని దానాల కన్న విద్యా దానం గొప్పదని నినాదంతో ముందుకు సాగుతూ గడ్డం గంగాధర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోషామహల్ నియోజకవర్గంలోని నిరుపేద విద్యార్ధీనీ, విద్యార్థులకు ఉచితంగా ఇంటర్,డిగ్రీ,పిజి విద్యను అందించేందుకు శ్రీకారం చుట్టినట్లు ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. గౌలిగూడలోని ఫౌండేషన్ కార్యాలయంలో రెండవ ధపా ధరఖాస్తు తీసుకుని అందచేసిన ధరాఖాస్తులను అడ్మిషన్‌కు సంబంధించి కసరత్తు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గం లో నిరుపేదలు, అధికంగా ఉన్నట్లు తెలిపారు. ఈసంవత్సరం ఇంటర్,డిగ్రీ,పిజి విద్యార్ధీనీ,విద్యార్థుల నుంచి ఉచిత విద్య కోసం ధరఖాస్తులను పంపిణీ చేసి,తీసుకోవడం జరుగుతుందన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లల ఉన్నతమైన భవిష్యత్తు కోసం కళాశాలలో ఉచిత విద్యను ఉపయోగించుకోవాలన్నారు.

### చిక్కడపల్లి వార్డు కార్యాలయంలో

## రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాలు

చిక్కడపల్లి, మే 31 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాలను జూన్ 2న ఘనంగా నిర్వహించబోతున్నట్లు జిహెచ్ఎంసి సర్కిల్-15 డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య వివరించారు. ఆ రోజు ఉదయం ఏడున్నర గంటలకు చిక్కడపల్లి మెట్రోస్టేషన్ పక్కనే ఉన్న చిక్కడపల్లి వార్డు కార్యాలయంలో ఈ వేడుకలు జరుగుతాయని, జిహెచ్ఎంసి సర్కిల్-15కు చెందిన అధికారులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, సిబ్బంది విధిగా రావాలని సూచించారు.

## అంబర్‌పేటలో పండుగ వాతావరణంలో దశాబ్ధి ఉత్సవాలు

ఎడ్ల సుధాకర్‌రెడ్డి



కెసిఆర్ ప్రభుత్వ అభివృద్ధిపై రూపొందించిన ఆడియో, వీడియోలను ఆవిష్కరిస్తున్న టిఆర్ఎస్ ఇన్‌చార్జీ ఎడ్ల సుధాకర్‌రెడ్డి,చిత్రంలో గరిగంటి రమేష్, మురళీకృష్ణ తదితరులు

హైదరాబాద్, మే 31 ప్రభాతవార్త : జూన్ 2 నుంచి ప్రారంభం కానున్న దశాబ్ధి ఉత్సవాలను అంబర్‌పేట నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో నిర్వహిస్తామని నియోజకవర్గం ఇన్‌చార్జీ ఎడ్ల సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం అంబర్‌పేట చే నెంబర్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై రూపొందించిన ఆడియో, వీడియోలను ఎడ్ల సుధాకర్‌రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సుధా కర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ తొమ్మిదేండ్ల కాలంలో ప్రపంచం లోనే ఎక్కడాలేని విధంగా వినూత్న పథకాలు అమలు చేస్తూ అన్ని రంగాల్లో రాష్ట్రం అద్భుత ప్రగతి సాధించిందన్నారు. సిఎం కెసిఆర్ ఇచ్చిన పిలుపులో భాగంగా అంబర్‌పేట నియోజకవర్గంలోని ఐదు డివిజన్లలో జూన్ 2 నుంచి 22వ తేదీ వరకు దశాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసేందుకు రెండు ప్రచార రథాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సిఎం కెసిఆర్ పిలుపు మేరకు నియోజకవర్గంలో రైతు దినోత్సవ వేడుకలు, విద్యుత్ విజయోత్స వేడుకలు, పారిశ్రామిక వేడుకలు సాగునీటి దినోత్సవం, సాంస్కృతిక వేడుకలు, సంక్షేమ పథకాల సభలు, తెలంగాణ సుపరిపాలన వేడుకలు, సాహిత్య దినోత్సవం వేడుకలు, తెలంగాణ రన్, మహిళా సంక్షేమ దినోత్సవం వేడుకలు, వైద్య ఆరోగ్య వేడుకలు, పల్లె ప్రగతి దినోత్సవ వేడుకలు, పట్టణ ప్రగతి దినోత్సవం, గిరిజన దినోత్సవ వేడుకలు, మంచినీటి పం డుగ, హరిత దినోత్సవ వేడుకలు, తెలంగాణ విద్యా దినోత్సవం, అధ్యాత్మిక దినోత్సవ వేడుకలు, అమరవీరులకు నివాళులు కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎడ్ల సుధాకర్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారులు, అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పులి జగన్, గ్రేటర్ బిఆర్ఎస్ నాయకులు గరిగంటి రమేష్, కె.మురళీకృష్ణ, బి.నాగేష్‌గౌడ్, జీవన్‌గౌడ్, దేవిరెడ్డి విజితారెడ్డి, జెడి రాహుల్, ఎం.జనార్ధన్, చందర్ చారి, దిలీప్‌కుమార్, బాబా, గౌస్‌పాషా, ప్రకాష్‌రెడ్డి, పి.శంకర్, ఖలీద్, యూసుఫ్, లక్ష్మీ, సూర్యలోఖ్మ, దయానంద్, దేవేందర్, కనకయ్య, భూషణ్ తదితరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు జవహర్‌నగర్ కమ్యునిటీ హాల్‌లో వార్డు ఆఫీస్ ఏర్పాటు ఉపసంహరణ

**ఫలించిన జవహర్‌నగర్ కాలనీ వాసుల కోరిక**



ఫోటో రైటప్-ఫైల్‌నేమ్-సికెపి)-ప్రసంగిస్తున్న కాలనీ వాసులు

చిక్కడపల్లి, మే 31 ప్రభాతవార్త: గత కొన్ని రోజులుగా వివాదాస్పద నిర్ణయంగా మారిన జవహర్‌నగర్ కమ్యునిటీ హాల్‌ను వార్డు కార్యాలయంగా మార్పు ప్రక్రియను జవహర్‌నగర్ కాలనీవాసులు, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, ఇటు బిఆర్ఎస్, అటు గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ ప్రత్యేక చొరవ, స్థానికుల ఆందోళనలు, నిరసనలు, పరస్పర ప్రకటనల అనంతరం జిహెచ్ఎస్ ఉన్నతాధికారులు ఉపసంహరించుకున్నారు. ఇదే విషయంపై మంగళవారం మధ్యాహ్నం గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, బిజెపి నగర నాయకుడు ఎ.వినయకుమార్ ఏకంగా జిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించగా ఆయన నేరుగా జోనల్ కమిషనర్ బండారు శ్రీనివాస్‌రెడ్డికి ఫోన్‌లోనే ఉపసంరహానణ ఆదేశాలను జారీ చేశారు. దీంతో కార్పొరేటర్ కమిషనర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డివిజన్ ప్రజలకు వారికి ఎటువంటి అన్యాయం జరగకుండా అండగా నిలవడమే తన ముందున్న ప్రధాన కర్తవ్యమని అన్నారు. జవహర్‌నగర్ కమ్యునిటీ హాల్‌లో ఎస్సార్టీ, టిఆర్టీ రెసిడెన్షియల్ అసోసియేషన్ నాయకులు మారిశెట్టి నర్సింగరావు, నర్మెట్ట మల్లేష్, గుండు జగదీశ్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు రత్నాసాయిచంద్ మాట్లాడుతూ ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, కార్పొరేటర్ పావనీ వినయకుమార్‌లు ప్రత్యేక శ్రద్ద తీసుకోవడం వల్ల మరోచోటికి తరలించడం జరిగిందన్నారు. పేదలకు ఉపయోగపడే కమ్యునిటీహాల్ వారికి అసౌకర్య కలిగే చర్యలు, భవిష్యత్తులో కూడా ఎలాంటి కార్యాలయాల ఏర్పాటు చేయరాదని కోరారు. బిఆర్ఎస్ నేతలు, అసోసియేషన్ సభ్యులు ఆకుల శ్రీనివాస్, పిఎస్.శ్రీనివాస్, జి.సురేందర్, శ్రీధర్‌రెడ్డి, రవిశంకర్‌గుప్త, సిహెచ్.సాయిలు, పున్న సత్యనారాయణ, మధుకర్, దేవయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**-డిఎల్ఎఫ్ గార్డెన్‌లో మొక్కలు నాటిన సర్పంచ్**



డిఎల్ఎఫ్ గార్డెన్‌లో మొక్కలు నాటుతున్న సర్పంచ్, విద్యుత్ ఎడిఇకే.రవిందర్ తదితరులు

**నందిగామ మే31,ప్రభాతవార్త :**
పారిశ్రామిక ప్రాంతంగా, రియల్ ఎస్టేట్ నిర్మాణం పరంగా దినదినాభివృద్ధిలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నందిగామ మండలంలో ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలని నందిగామ సర్పంచ్, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జిల్లెల వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. నందిగామ శివారులో బైపాస్ జాతీయ రహదారి పక్కనున్న డిఎల్ఎఫ్ గాయత్రీ గార్డెన్ నందిగామ విద్యుత్ సబ్‌స్టేషన్ ఉప కేంద్రం ఆవరణలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...ప్రాణ వాయువునిచ్చే మొక్కలు నాటి పర్యవరణ పరిరక్షణకు పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేక్కొండ కుమార్ గౌడ్, ఎడిఇ రవిందర్ ,ఎఈ శ్రీధర్, విద్యాకమిటీ చైర్మన్ రాములు, శివ్వగల్ల రమేష్, ఎండి రియాజ్ కోర్న నర్సింలు, బిఆర్ఎస్ నాయకులు, విద్యుత్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## కారుణ జన్ముడు సిఎం కెసిఆర్

**-బ్రాహ్మణ సంక్షేమ భవనం నిర్మితం ఓ సువర్ణాధ్యాయం**

**-ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన బ్రాహ్మణోత్తములు**

**నందిగామ మే31,ప్రభాతవార్త :**
పురోహితుల సంక్షేమం వారి అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ భాగ్యనగరంలో బ్రాహ్మణ సంక్షేమ భవనం నిర్మించడం చరిత్రలో ఓ సువర్ణాధ్యాయమని, సిఎం కెసిఆర్ కారుణ జన్ముడని ప్రముఖ న్యాయవాది మాడుగల విక్రం శర్మ అభివర్ణించారు. బ్రాహ్మణుల సంక్షేమం కోసం హైదరాబాద్‌లో ఆరు ఎకరాల విస్తీర్ణంలో రూ.12.50 కోట్లతో కళ్యాణ మండపం, సమాచార కేంద్రం ఏర్పాటు సముదాయాలను అన్ని మౌలిక సదుపాయాలతో నిర్మించి ప్రారంభించడం గర్వకారణమన్నారు. ఈ బ్రాహ్మణ సంక్షేమ భవనం సముదాయం భవిష్యత్ తరాలకు మార్గదర్శకమవుతుందన్నారు. సమత, మమత, సహనం, త్యాగం, ధర్మం ,శాంతికి ఈ భవనం సంకేతంగా నిలుస్తుందని ఈ సందర్భంగా సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రదాత సిఎం కెసిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి



వైద్యులతో మాట్లాడుతున్న సర్పంచ్ గాంగ్లీబాయి

**జిల్లెడు చౌదరిగూడ, మే 31,(ప్రభాతవార్త):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వాచ్యాతాండ సర్పంచ్ గాంగ్గీబాయి అన్నారు. బుధవారం గ్రామంలో ఆమె కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని ప్రారంబించారు. గ్రామ పంచాయితీలోని ప్రజలందరు ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మల్లేష్, గ్రామస్తులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

### తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జీ శ్రీబోసురాజును కలిసిన మధుసూదన్‌రెడ్డి



తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జీ శ్రీబోసురాజును కలిసిన మధుసూదన్‌రెడ్డి

**షాబాద్, మే 31. ప్రభాతవార్త :**
తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ శ్రీ బోసురాజుకు కర్ణాటక రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టినందున టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంలో ఇరిగేషన్, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన శ్రీబోసురాజును బెంగళూర్‌లో ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ.... కర్ణాటకలో వచ్చిన ఫలితాలే తెలంగాణలోను రానున్నాయని, ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు.

## తప్పుడు ఆరోపణలు తగదు : సర్పంచ్ సంతోష



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ సంతోష

**యాచారం, మే 31 ప్రభాతవార్త**
మహిళా సర్పంచ్ అని చూడకుండా వేధింపులకు గురి చేయడం తగదని తక్కల్లపల్లి గ్రామ సర్పంచ్ కంబాలపల్లి సంతోష ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె వార్డు సభ్యులతో కలిసి మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధి అయినటువంటి ఒక వ్యక్తి మహిళా సర్పంచ్ అని చూడకుండా గత కొంత కాలంగా వేధింపులకు గురి చేస్తున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎంపీవో శ్రీలత ఆధ్వర్యంలో తన ఇంటిని కూల్చేందుకు కుతంత్రాలు చేశారన్నారు. అనవసర విషయాన్ని రాద్ధాంతం చేస్తూ టీవీ ఛానెల్స్‌లో ఇస్తూ తన పరువు ప్రతిష్టను మంటగలిపారని తీవ్ర ఆవేశంతో తమ భాదను వెల్లడించారు. ఒక వ్యక్తి తనను టార్గెట్ చేస్తూ ఆందోళనకు గురి చేస్తున్నారని ఈ విషయంలో ఆయన తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. మంచిగా మాట్లాడుతూనే వెనుక గోతులు తోవ్వుతున్నారని మండిపడ్డారు. తనపై చేసిన ఆరోపణలు నిరూపిస్తే తక్షణమే పదవికి రాజీనామా చేస్తానన్నారు. తప్పుడు ఆరోపణలకు పాల్పడుతున్న వ్యక్తి బాగోతమంతా సరైన సమయంలో బయడపెడతామని హెచ్చరించారు.

## ఉపాధి కూలీలకు రాగి జావ పంపిణీ

**దౌల్తాబాద్, మే 31 ( ప్రభాతవార్త ):** మండల రైతు సంఘం, వాసన్ సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గోకఫస్లాబాద్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు బుధవారం రాగి జావ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసన్ సంస్థ సీసీ గోపాల్ మాట్లాడుతూ రాగి జావ తాగడంతో జీర్ణ శక్తి పెరుగుతుందన్నారు. మహిళల్లో రక్త హీనత తగ్గి ఎముకలు ధృఢంగా తయారు అవుతాయన్నారు. బీపీ, షుగర్, రాకుండా కాపాడుతుందన్నా రు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అనంతయ్య, మేటీలు ఎస్.వెంకటప్ప, రాంచందర్, పి.వెంకటప్ప, కోయ నర్సిములు, కూలీలు పాల్గొన్నారు.

# ఆయన యాభైలో ఇరవై ఏళ్ల వేగం

**-ఫిట్‌నెస్‌లో ఎంతో బెస్ట్**

**-అంతర్జాతీయ క్రీడల్లో సిల్వర్ పతకం ఆయన సొంతం**

**-ఆయనే చేవెళ్ల ఆర్డీఓ వేణుమాధవరావు**



చేవెళ్ల ఆర్డీఓ వేణుమాధవరావును అభినందిస్తున్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీశ్



సిల్వర్ మెడల్ సాధించి భారత జాతీయ పతాకంతో వేణుమాధవరావు

**మొయినాబాద్, మే 31 ప్రభాతవార్త:**
సాధారణంగా చాలా మంది తమ వయస్సు అనుభవానికి తగ్గట్లుగా ఆయా వృత్తులు, ఉపాధి, ఉద్యోగాల్లో రాణిస్తుంటారు. అవార్డు, రివార్డులు, పతకాలు కూడా పొందుతుంటారు. కానీ రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ఆర్డీఓ వేణుమాధవరావు టాలెంటే వేరు. ఆయన వయస్సు 50 అయితే ఆయన 20 ఏళ్ల వయస్సులో చూపించే ఉత్సాహం చూపిస్తూ తాను ఏమాత్రం 20 ఏళ్ల వయస్సున్న వాళ్లకు తగ్గకుండా తన ప్రతిభను చాటుతున్నారు. దర్జాగా ప్రభుత్వ ఉన్నతాధికారి హోదాలో ఉద్యోగం చేస్తూ సాయంత్రానికి రిలాక్స్ అయిపోవచ్చు. అలా అయిపోయే వాళ్లు ఎంతో మంది ఉన్నారు. కానీ ఆర్డీఓ వేణుమాధవరావు మాత్రం అందుకు భిన్నం. తన వయస్సు 50 కదా అని ఆలోచించకుండా ఫిట్‌నెస్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తారు. ఎన్ని పనుల్లో బిజీగా ఉన్నా తీరిక దొరగ్గానే అటు ఆరోగ్యం కోసం ఇటు క్రీడలు, ఫిట్‌నెస్ కోసం కష్టపడతారు. అలా కష్టపడే ఆయన ఇటీవల దక్షిణకొరియాలో జరిగిన ఆసియా ఫసిఫిక్ మాస్టర్ గేమ్స్ 2023లో ట్రిబుల్ లాంగ్ జంప్ విభాగంలో సిల్వర్ మెడల్‌ను సొంతం చేసుకుని అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుల పక్కన స్థానం దక్కించుకున్నారు. అంతే కాకుండా తెలంగాణ రాష్ట్రానికి, రంగారెడ్డి జిల్లాకు, తాను పని చేస్తున్న చేవెళ్ల డివిజన్‌కు అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చారు. దీంతో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్ నుంచి రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మాధవరావు వరకు అందరి ప్రశంసలు అందుకున్నారు. నిత్యం అధికారిక పనుల్లో బిజీగా ఉంటూ కనీసం ఫిట్‌నెస్‌కు కూడా సమయం కేటాయించలేని ఎంతో మందికి ఆర్డీఓ వేణుమాధవరావు స్ఫూర్తిదాయకమని అభినందనలతో ముంచెత్తారు. ఉద్యోగం ఉద్యోగమే, ఫిట్‌నెస్, క్రీడల్లో ప్రాక్టీస్ వంటివి ప్రణాళికాబద్దంగా చేస్తూ ఆయన అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో తనదైన సత్తా చాటారు, భవిష్యత్తులో మరిన్ని జాతీయ క్రీడా పోటీల్లో మరిన్ని పతకాలు సాధించాలని వారు తమ మద్దతు ప్రకటించారు. ఇందుకు ఆర్డీఓ వేణుమాధవరావు కూడా ఎంతో ఆనందంతో ఉప్పొంగిపోయారు. తాను భవిష్యత్తులో కూడా ఇటువంటి పతకాలు సొంతం చేసుకుంటానని ధీమా వ్యక్తం చేశారు. ఇక వేణుమాధవరావు గురించి చెప్పాలంటే బాల్యం నుంచి ఆటలపై ఉన్న మక్కువే నిరంతరం శరీరాన్ని ఫిట్‌నెస్‌గా ఉంచుకునేందుకు అలవాటుపడ్డారు. అంతేకాకుండా మత్తు పానీయాలకు దూరంగా ఉంటూ శారీరక ధారుఢ్యాన్ని మెరుగుపర్చుకునేందుకు నిరంతరం కష్టపడేవాడినని ఆయనే స్వయంగా చెప్పారు. పని ఒత్తిడితో శారీరక శ్రమ మర్చిపోయినా, దేహధారుఢ్యానికి పదును పెట్టకపోయినా ఫిట్‌నెస్ తగ్గి క్రీడల్లో పాల్గొనే జోష్ తగ్గిపోతుందని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నిరంతరం ప్రతి రోజు 40 నిమిషాల నడక, పలు శారీరక వ్యాయామ ప్రక్రియలు, యోగా వంటి వాటిని అభ్యసించడం ద్వారా తనదైన దేహధారుఢ్యాన్ని ఆయన సొంతం చేసుకున్నారు. ఇప్పుడు అదే ఆయనకు అంతర్జాతీయ స్థాయిలో పతకాలను తెచ్చిపెడుతోంది. ఇంతకు ముందు కూడా ఆయన జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో తనదైన క్రీడా ప్రతిభను చాటి అనేక పతకాలు సాధించారు. ప్రభుత్వ అధికారి హోదాలో ఉంటే తనదైన ప్రతిభ చాటిన ఇటువంటి వారు అరుదుగా ఉంటారని సర్వత్రా ప్రశంసలతో ముంచెత్తారు.

### యువత ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టాలి..

నేటి యువత ఫిట్‌నెస్‌పై దృష్టిసారించి తమకు నచ్చిన క్రీడల్లో రాణించాలని ఆర్డీఓ వేణుమాధవరావు యువకు మార్గనిర్దేశనం చేశారు. చెడు మార్గాలు పట్టకుండా, మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా తమ బంగారు భవిష్యత్తుకు క్రీడలతో మంచి బాటలు వేసుకోవాలని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్న విధంగా నేటి యువతే మంచి ఫిట్‌నెస్‌తో క్రీడల్లో రాణించి భవిష్యత్తు తరానికి స్ఫూర్తిదాయకంగా ఉండాలని ఆకాంక్షించారు. మంచి దేహధారుఢ్యానికి నిత్యం వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం, జీవన శైలిని అలవాటు చేసుకుంటనే క్రీడా పోటీల్లో రాణించగలుగుతారని, ప్రతి ఒక్క యువతీ యువకులు గుర్తుంచుకోవాలని ఆయన దిశా నిర్దేశం చేశారు.

## కళ్యాణలక్ష్మీ పథకం ఆడపిల్లల పెళ్లిళ్లకు వరం : ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి



లబ్దిదారులకు చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

**పెద్దేముల్, మే 31ప్రభాతవార్త**
కళ్యాణలక్ష్మీ పథకం అడపిల్లలకు వరం లాంటిదని తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. బుధవారం పెద్దముల్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో లబ్దిదారులకు కళ్యాలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి మాట్లాడుతు అడపిల్లలు తల్లిదండ్రులకు భారం కాకూడదనే సదుద్దేశ్యంతో సీఎం కేసీఆర్ ప్రభుత్వం కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ప్రజా సంక్షేమమే తెలంగాణా రాష్ట్ర ధేయమని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణా రాష్ట్రం నెంబర్ వన్ స్దానంలో ఉందని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని అన్నారు. అనంతరం 58 మంది లబ్దిదారులకు రూ.58లక్షల6728 చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ధారాసింగ్, ఎంపీపీ అనురాధరమేష్, పెద్దేముల్ ఎఫ్ఎస్‌సీ చెర్మెన్ ధ్యావరి విష్ణువర్దన్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ఉపాద్యక్షులు వెంకటేష్‌చారి, సర్పంచ్‌లు సంఘం అద్యక్షులు జనార్ధన్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు హైదర్ పాండు, వీరప్ప, సీనియర్ నాయకులు రుక్మాపూర్ రమేష్‌లతో పాటు తహాశీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, ఎంపీడీఓ లక్ష్మయ్య, ఆర్ఐ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి



నాగారం నేతాజీనగర్‌లో చిల్డ్రన్స్ ఫస్ట్ స్టెప్ డే కేర్ స్కూల్‌ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, మే31, ప్రభాతవార్త:**
విద్యార్థులు ఉన్నత చదువులు చదివాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీలో రోడ్ నెంబర్ 9లో చిల్డ్రన్స్ ఫస్ట్ స్టెప్ డే కేర్ స్కూల్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని కోరారు. కేవలం సంపద కోసం కాకుండా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చదువు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, స్కూల్ ప్రిన్సిపల్ కళ్యాణి, టీచర్ భవ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యావలంటీర్‌కు మూడు నెలల జీతం పంపిణీ



అవుశాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న విద్యావాలంటీర్‌కు పదివేల రూపాయల వేతనం అందజేస్తున్న సర్పంచ్ కావేరి

**ఘట్‌కేసర్ రూరల్, మే 31, ప్రభాతవార్త:**
మండలంలోని అవుశాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యావాలంటీర్‌గా పనిచేస్తున్న అఫ్తానాకి మూడు నెలల జీతం పదివేల రూపాయలు గ్రామ సర్పంచ్ వై. కావేరి బుధవారం అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియమాకం సంపూర్తిగా లేకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు కొరకు నియమించిన విద్యా వాలంటీర్లకు గ్రామ సర్పంచ్ కావేరి బకాయి పడిన మూడు నెలల జీతం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు బీజేపీ నాయకుడు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, గుమ్మడి ప్రవీణ్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కంచర్ల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వెంకటాపూర్ గ్రామంలో సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి పర్యటన



**తలకొండపల్లి మే31,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల వెంకటాపూర్ గ్రామంలో బుధవారం ఐక్యత ఫౌండేషన్ ఎక్సుక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనల్లో భాగంగా గ్రామంలోని ఎల్లమ్మ గుడి ,పురాతన హనుమాన్ దేవాలయం, మరియు పీర్లకొట్టం మొదలగు వాటిని సందర్శించడం జరిగింది. అలాగే గ్రామంలోని ముదిరాజ్ సంఘం సభ్యులతో మాట్లాడుతూ...ప్రస్తుత పరిస్థితులలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం జరిగింది. గ్రామానికి చెందిన సొప్పరి ఆంజనేయులు అనారోగ్యంతో కాలు కోల్పొయిన విషయం తెలుసుకొని పరామర్శించి వారి కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అండగా ఉండి వారికి కావాల్సిన సహాయం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామపెద్దలు ,యువకులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం

**కొమురవెల్లి/తొగుట, మే 31, ప్రభాతవార్త :**
దశాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దామని ఎంపిపి తలారి కీర్తన అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో దశాబ్ధి ఉత్సవాల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాక ముందు ఈ ప్రాంతం ఎలా ఉండేది.. వచ్చిన తర్వాత ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత అందరిపై ఉందన్నారు. జూన్ 2 నుంచి 22 వరకు నిర్వహించే దశాబ్ధి ఉత్సవాలను విజయవంతం చేద్దామన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ అనురాధ, సర్పంచ్‌లు కృష్ణారెడ్డి, స్వామి, రమణారెడ్డి, ఎంపిఓ, వ్యవసాయ అధికారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**తొగుటలో...**
సిఎం కెసిఆర్ నాయకత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు దశాబ్ధి ఉత్సవాలలో ప్రజలకు వివరించాలని వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ధి ఉత్సవాలలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేసి విజయవంతం చేద్దామన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కొమురయ్య, పిఎసిఎస్ చైర్మన్ హరికృష్ణారెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు బోదనం కనకయ్య, సర్పంచ్ కొండల్‌రెడ్డి, నర్సింలు, ఒజుల, ఇంచార్జి ఎంపిడిఓ శ్రీనివాస్, పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలపై సమీక్ష సమావేశం

**హుస్నాబాద్/అక్కన్నపేట :** హుస్నాబాద్, అక్కన్నపేట మండల కేంద్రాల లో దశాబ్ధి ఉత్సవాలపై ఆయా మండలాల ఎంపిపిలు లకావత్ మానస సుభాష్, మాలోతు లక్ష్మిభీలునాయక్, అక్కన్నపేట జడ్పిటిసి భూక్య మంగ శ్రీనివాస్ సంబందిత అధికారులు, నాయకులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20రోజుల పాటు నిర్వ హించనున్న ఈ ఉత్సవాల్లో అధికారులు, నాయకులు సమన్వయంతో పని చేయాలన్నారు. అక్కన్నపేట రైతు వేదికలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి మండలంలో 30కిపైగా ఉన్న సర్పంచ్, ఎంపిటిసిలలో ఇద్దరు, ముగ్గురు మాత్రమే హాజరుకావడంతో ఈ దశాబ్ది వేడుకలు మండల వ్యాప్తంగా సక్రమంగా జరుగుతాయా లేదా అనే ప్రశ్నకు తావునిస్తుంది. ఈ కార్యక్రమాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి, హుస్నాబాద్ ఎంపిడివో కుమారస్వామి, ఎస్ఐ తోట మహేష్, ఏంపివో సత్యనారాయణ, అక్కన్నపేట తహసీల్ధార్ సంజీవ్‌కుమార్, ఎంపిడివో సత్యపాల్‌రెడ్డి, ఎంపివొ కవికుమార్, ఎంపిటిసి పెసరు సాంబరాజు, లింగాల శ్రీనివాస్, బైరి రవిందర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

### దశాబ్ది ఉత్సవాలను వైభవంగా నిర్వహిద్దాం : మున్సిపల్ చైర్మన్

**సిద్దిపేట టౌన్, మే 31, ప్రభాతవార్త :** దశాబ్ధి ఉత్సవాలను వైభవంగా నిర్వహిద్దామని పట్టణ మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల రాజనర్సు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 2 నుంచి 22 వరకు జరిగే ఉత్సవాల్లో అధికారులు భాగస్వామ్యమై విజయవంతం చేయాలని నిర్లక్ష్యంచేస్తే సహించేది లేదన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పట్టణానికి ఎప్పటికపుడు పరిశుభ్రంగా వుండేలా చూడాలన్నారు. కోమటి చెరువు రుబీ నెక్లెస్ రోడ్ మరింత అందంగా ముస్తాబు చేయాలన్నారు. అలాగే ఎజెండా లో పొందుపరిచిన అంశాలను పాలక వర్గం ఆమోదించింది. సమా వేశంలో వైస్ ఛైర్మన్ కనకరాజు, కమిషనర్ సంపత్ కుమార్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

### వినియోగదారులను ఆరోగ్యంగా ఉంచడమే లక్ష్యం

శామీర్‌పేట మే31, ప్రభాతవార్త : వేసవి సీజన్‌ను ఆస్వాదిస్తూ వేడి, చెమటలు నుండి ఉపశమనం పొందండి. సీజన్‌లో మీకు ఇష్టమైన పండ్లు, కూరగాయలను రసంతో నిండిన పుచ్చకాయలు నుండి నోరూరించే మామిడి పండ్ల మరెన్నో జూన్ 1 నుండి 7వరకు అమేజాన్ ఫ్రెష్ వారి సూపర్ వేల్యూ డేస్ నుండి గొప్ప ఆఫర్స్‌తో ఆనందించండి మీరు అభిమానించే మరియు మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచే, చల్లగా ఉంచే పండ్లు, కూరగాయలు తదితరవి నిల్వ చేసుకొండి. ఈ సీజన్‌లో అవసరమైన అన్నింటిని నిల్వ చేసుకునేలా నిర్ధారించండి బ్రాండ్స్‌పై 45శాతం వరకు తగ్గింపు పొందవచ్చుని వెల్లడించింది.

### దూదిమెట్ల బాల్‌రాజుయాదవ్ దంపతులకు సన్మానం



శామీర్‌పేటలో రాష్ట్ర గొర్రెల, మేకల సంస్థ చైర్మన్ దూదిమెట్ల బాల్‌రాజుయాదవ్ దంపతులను సన్మానించిన కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అప్జల్‌ఖాన్, పాల్గొన్న నాయకులు

**శామీర్‌పేట, మే 31, ప్రభాతవార్త**
శామీర్‌పేట గ్రామాన్ని సందర్శించిన రాష్ట్ర గొర్రెల, మేకల సంస్థ చైర్మన్ దూదిమెట్ల బాల్‌రాజుయాదవ్ దంపతులను కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అప్జల్‌ఖాన్ సన్మానించారు. బుధవారం శామీర్‌పేట ఉమ్మడి మండల పర్యటనకు వచ్చిన ఆయనను శామీర్‌పేటలో కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అప్జల్‌ఖాన్ మర్యాదపూర్వకంగ వారిని సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగ రాష్ట్ర గొర్రెల, మేకల సంస్థ చైర్మన్ దూదిమెట్ల బాల్‌రాజుయాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కోసం ఆహర్నిశలు కృషి చేస్తున్న అప్జల్‌ఖాన్‌కు భవిషత్‌లో మంచి అవకాశాలు ఉంటాయని అన్నారు. తన వంతుగా పూర్తి సహకారం ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మేడ్చల్ జిల్లా కోఆర్డినేటర్ చాప భాస్కర్‌యాదవ్, జిల్లా బిఆర్ఎస్‌వి ఉపాధ్యక్షులు చీర వినోద్‌కుమార్, బిఆర్ఎస్ నాయకులు పవన్, లింగంపల్లి సర్పంచు కె.వెంకటేశ, మమ్మద్ గౌస్, బి.వెంకటేశ, తిరుపతిరెడ్డి, మధు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## 9 ఏళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన

**- మండల బిజెపి కార్యవర్గ సమావేశం**



శామీర్‌పేట మండల బిజెపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఓబిసి మోర్చ రాష్ట్ర సభ్యులు కాలేరు రామోజీ, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు వంగరి హృదయ్‌కుమార్, పలువురు నాయకులు

**శామీర్‌పేట, మే 31, ప్రభాతవార్త**
కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ 9ఏళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకవెళ్లటానికి శామీర్‌పేట మండల బిజెపి కార్యవర్గ సమావేశంలో పార్టీ నాయకులకు ఓబిసి మోర్చ రాష్ట్ర సభ్యులు కాలేరు రామోజీ వివరించారు. శామీర్‌పేట మండల బిజెపి కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. నెల రోజుల పాటు ప్రధాని నరేంద్రమోదీ 9ఏళ్ల పాలన సందర్భంగ నిర్వహించే సేవా కార్యక్రమాలు, జూన్ 18నుంచి 25వరకు బిజెపి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన మండల పార్టీ నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు వంగరి హృధయ్‌కుమార్, జిల్లా కార్యవర్గసభ్యులు అశోక్, మండల బిజెపి అధ్యక్షులు యాదగిరి, ప్రధాన కార్యదర్శి నర్సింగ్‌రావు, జిల్లా నాయకులు పి.కుమార్‌గౌడ్, మండల ఉపాధ్యక్షులు ఎస్.లక్ష్మణ్, కె.శ్రీనివాస్, మండల నాయకులు తుంకి భాస్కర్, వి.బాలేశ్, బి.రాజు, వై.సాయికుమార్, బి.శ్యామ్, తుంకి రమేశ్, ఎస్.నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసీతారాముల శాంతి కళ్యాణం

**జగదేవ్‌పూర్, మే 31 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని జంగంరెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీకోదండ రామచంద్ర స్వామి దేవస్థానంలో శ్రీసీతా రాముల విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమం ఐదు రోజులుగా వైభవంగా జరుగు తుండగా బుధవారం శ్రీసీతారాముల శాంతి కళ్యాణం ఘనంగా నిర్వహిం చారు. ఈకార్యక్రమానికి ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి హాజరై స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ హయాంలో పురాతన దేవాలయాలకు మహర్దశ సంతరించుకుందని, శ్రీసీతారామచంద్రస్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎసర్పంచ్ దుబ్బాక కుమార్, ఉపసర్పంచ్ నర్సింలు, జగదేవ్‌పూర్ పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, స్థానిక నాయకులు నర్సింలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

### పేదింటి ఆడపడుచు వివాహానికి పుస్తెలు, మెట్టెలు అందజేత

**జగదేవ్‌పూర్, మే 31 (ప్రభాతవార్త):** మండలపరిధిలోని చాట్లపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ కదుర్ల లక్ష్మి, మల్లయ్యల కూతురు సంధ్య వివాహం బుధవారం జరుగగా విషయం తెలుసుకున్న సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్ పుస్తెలు, మెట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఆడపడుచు వివాహానికి ఉచితంగా పుస్తెలు, మెట్టెలను అందిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో అన్నెబోయిన కనకయ్య, కొంతం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో గేదె మృతి




మృతి చెందిన గేదెను పరిశీలిస్తున్న దృశ్యం

**యాచారం, మే 31 ప్రభాతవార్త**
మండల పరిధిలోని తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన మారేదుపల్లి లాల్‌రెడ్డి అనే రైతుకు చెందిన వ్యవసాయ పొలంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తాకి గేదె మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. మేతకు వెళ్లిన గేదె ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలను తాకడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ. 70 వేల వరకు ఉంటుందని భాదితుడు తెలిపారు. విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్ప ంచ్ కంబాలపల్లి సంతోష రమేష్, పశు వైద్యాధికారులు దూపసింగ్, కిరణ్, వార్డు సభ్యులు పట్నం లక్ష్మమ్మ తదితరులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రభుత్వం తరపున పరిహారం అందజేసి భాదిత రైతును ఆదుకోవాలని వారు కోరారు.

## నాటు సార స్థావరాలపై పోలీసుల దాడి

**-50లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం**

**ఇబ్రహీంపట్నం, మే 31, ప్రభాతావార్త:**
మంచాల మండలంలోని నాటు సార తయారీ స్థావరాలపై ఇబ్రహీంపట్నం ఎక్స్‌సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. సిఐ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఐ యాదయ్య మండలంలోని బోడకొండ, ఆంబోత్ తండాలల్లో ఆకస్మిక దాడులు నిర్వహించగా 2.5లీటర్ల నాటు సారాను స్వాధినం చేసుకున్నారు. సారా తయారు చేయడానికి నిల్వ ఉంచిన 50లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. ఇద్దరిపై కేసులు నమోదు చేసి నోటీసులు అందజేసినట్లు పోలీసులు తెలిపారు.



నాటుసారాను పట్టుకున్న ఇబ్రహీంపట్నం ఎక్స్‌సైజ్ పోలీసులు

